**మనుషుల్ని చదివారు..**
**పుస్తకాలతో మాట్లాడారు!**

కేసీఆర్ వ్యక్తిత్వానికి వేల పుస్తకాలు మెరుగులు దిద్దితే.. నాయకత్వాన్ని లక్షల జీవితాలు తీర్చిదిద్దాయి. అలుపు తెలియని చదువరి ఆయన. ప్రాచీన, ఆధునిక సాహిత్యాలు కరతలామలకాలు. హృద్యమైన గద్యాన్ని ఎంత ఇష్టపడతారో, భావగంభీరమైన పద్యాన్నీ అంతే ప్రేమిస్తారు. పదాల పోహళింపును మెచ్చుకుంటారు. కొసమెరుపులకు మురిసిపోతారు. పెద్దన శైలికి పెద్ద అభిమాని. 'అటజని కాంచె భూమిసురు డంబర చుంబి శిరస్సరజ్ఝరీ..' అంటూ మనుచరిత్రను మక్కువతో ఒళ్లోకి తీసుకుంటారు. పోతన పేరు చెప్పగానే చేతులు ముకు ళితం అవుతాయి. 'బాల రసాల సాల నవ పల్లవ..' పద్యం గొంతుకలో పల్లవిస్తుంది. కాళన్న కవిత ఆ నోట కాళేశ్వర ప్రవాహమే. కోటి రతనాల వీణ కవి దాశరథిని శతకోటి సందర్భాల్లో స్మరించుకొని ఉంటారు. అనువాద సాహిత్యంలో రాహుల్ సాంకృత్యాయన్ 'ఓల్గా నుంచి గంగకు' నచ్చిన పుస్తకాల్లో ఒకటి. పత్రికా పఠనానికి కూడా కేసీఆర్ అంతే ప్రాధాన్యం ఇస్తారు. దినపత్రికల కట్టలు ముందేసుకుని కూర్చోవడంతో దినచర్య మొదల వుతుంది. మంచి వార్తలను గుర్తిస్తారు. లోతైన విశ్లేషణ లను మెచ్చుకుంటారు. సమస్యల ప్రస్తావన ఉంటే తప్పక స్పందిస్తారు. బాధితులకు న్యాయం చేస్తారు. పీడితులకు భరోసా ఇస్తారు.

కేసీఆర్‌కు మనుషుల్ని ఓ పుస్తకంలా ఆమూలాగ్రం చదవడమూ తెలుసు. ఆయన దృష్టిలో సమాజమే ఓ పెద్ద 'హ్యూమన్ లైబ్రరీ'. ముఖేముఖే సరస్వతి.. అన్నట్టు ప్రతి మనిషి నుంచీ తెలుసుకోవాల్సింది ఎంతో ఉందని నమ్ముతారు. ఆయన గొప్ప శ్రోత. ఎదురుగా ఉన్నది మేధావి కావచ్చు. మట్టిమనిషి కావచ్చు. మాట్లాడినంత సేపూ మాట్లాడనిస్తారు. చెవులప్పగించి వింటారు.. నిత్య విద్యార్థిలా, నిరంతర జిజ్ఞాసిలా. 'కేసీఆర్ నా గురించి తెలుసుకున్న తర్వాత, విన్న తర్వాత.. మిమ్మల్ని కలుసు కోవచ్చా అంటే.. రమ్మని ఆహ్వానించారు. ఒకరోజు కలి సినం. డే అంతా కూర్చున్నం. ఆయన అడుగుడు. నేను జెప్పుడు. నేను ఇంప్రెస్ అయ్యింది ఏందంటే.. ఆయన లోతుకుబోయి అడిగేది. చాలా ఇంప్రెస్ అయిన. విషయ అవగాహన ఉంటేనే ఆ క్వశ్చన్స్ వస్తయ్' అంటూ కేసీఆర్ లోని వినేగుణాన్ని ఓ సందర్భంలో మెచ్చుకున్నారు జయశంకర్ సార్. ఏ మీటింగ్‌కో వెళ్తున్నప్పుడు.. తనను పలకరించేవారు, తానే పలకరించి మాట్లాడమని ప్రోత్స హించేవారు, అది కేసీఆర్ వాహనమని గుర్తుపట్టి చేతులూపి, కారాపి గోడెళ్లబోసుకునేవారు.. ప్రతి గొంతుకా ఒక పేజీ. ప్రతి ప్రయాణం ఒక పుస్తకం. ఉత్తమ గ్రంథాలు.. మూసేసిన తర్వాత కూడా వదిలి పెట్టవు. సుఖంగా నిద్రపోనివ్వవు. స్థిమితంగా ఉండని వ్వవు. కేసీఆర్‌తో ములాఖత్‌లూ అంతే. ఆయన ఏదో తండాలో పల్లె నిద్రకు వెళ్లినప్పుడు అనుకోని సంఘటన జరిగింది. ఒక గిరిజనుడి ఇల్లు అగ్ని ప్రమాదానికి బూడి దైంది. దాంతోపాటే కష్టార్జితమైన సొమ్మూ కాలిపో యింది. ఆ ఇల్లాలి ఏడుపులు ఆయనను ఉద్వేగానికి గురి చేశాయి. అప్పుడే, మనసులో 'కల్యాణ లక్ష్మి'కి బీజం పడింది. దుబ్బాకలో చదువుకునే రోజుల్లో అతిదగ్గర నుంచీ గమనించిన బీడీ కార్మికుల బతుకులు.. ఆ వెత లను తీర్చాలన్న సంకల్పాన్ని ప్రసాదించాయి. పెన్షన్ స్కీమ్‌కు పునాది వేశాయి. తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న ప్రతి పథకానికీ ఓ బలమైన నేపథ్యం ఉంది. కేసీఆర్ జీవితానుభవాలతో అది ముడిపడి ఉంది. ఆయన అంతర్మథనంలోంచి పుట్టుకొచ్చి ఉంటుంది.

**దటీజ్.. కేసీఆర్!**



## వృద్ధాప్య పెన్షన్

వృద్ధులకు ఇచ్చే జీవన భృతి అర్థవంతంగా ఉండాలి. మనం ఇచ్చే పెన్షన్ కనీసం రెండు పూటలు వాళ్లు తినడానికి అక్కరకు రావాలి. మొదట్ల రూ.1,016 ఇచ్చుకున్నం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బలపడ్డాక రెండువేలకు పెంచుకున్నం. 'బిడ్డా మా కొడుకులు చూడకపోతే మా బతు కులు ఆగమైతుండె! రూ.2,016 పింఛన్ వస్తుంది. మంచిగ బతుకున్నం బిడ్డ. ఎవరికి మోతాదు లేకుండ ఉన్నం' అని చాలామంది ఇప్పుడు చెబుతున్నారు.

## ఒంటరి మహిళకు పెన్షన్

తెలంగాణ ప్రజల జీవికను పరిపుష్టం చేయా లని ప్రభుత్వం పని చేస్తున్నది. అందుకోసం పరిపాలనలో అణువణువూ మానవీయ కోణం ఆవిష్కరిస్తున్నది. మ్యానిఫెస్టోలో ప్రకటించ కున్నా మానవీయ కోణంలో ఆలోచించి ఒంటరి మహిళలకు అండగా ఉండాలని నిర్ణయించింది. పేదరికం పురుషుల కన్నా, మహిళలను అధి కంగా వేధిస్తుంది. నిస్సహాయులైన ఒంటరి స్త్రీలకు ఆసరా పెన్షన్ అందించి ఆదుకున్నాం.

## రైతుబీమా

రైతుబంధు పథకం సామాన్యమైనది కాదు. భారతదేశ రైతాంగ చరిత్రలో ఇదో సువర్ణా ధ్యాయం. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నం. యావత్తు దేశానికే తెలం గాణ దిక్సూచిగా నిలుస్తున్నది. 12,000 కోట్ల రూపాయలు బాజాప్తగా బడ్జెట్‌లో కేటాయించి శాసనసభలో బిల్లు పాసు చేయించి సగర్వంగా నేడు రైతుల చేతుల్లో పెడ్తున్నం.

**రైతే రాజు..**
**రాజే రైతు!**

'బాల రసాల సాల నవపల్లవ కోమల కావ్య కన్య కన్'.. పద్యంలో పోతనామాత్యుడు 'సత్కవుల్ హాలికు లైన నేమి?' అంటాడు. ఆమాటకొస్తే.. 'సత్కాలకుల్ హాలికులైన నేమి?'. అవును. రైతే రాజు..అని మురిసి పోతాం కానీ, నిన్నమొన్నటి వరకు రైతు పేదరికానికి కట్టుబానిస. ఉరితాళ్లకు తలవంచే అసమర్థుడు. గంజి నీళ్లకు గతిలేక.. పురుగుల మందును ఆశ్రయించే అల్పా యుష్కుడు. నష్టాల, కష్టాల జ్యేష్ఠలక్ష్మి పుత్రుడు. చంద్ర శేఖర రావు అనే రైతు రాజైన తర్వాతే అతని జాతకం మారింది. ఇరవై నాలుగు గంటలూ కరెంటు అందుతు న్నది. సాగునీటి రంగం బాగుపడింది. మూడు పంటలు పండుతున్నాయి. భూగర్భ జలాలు మెరుగుపడ్డాయి. బోరు వేయగానే జోరుగా నీళ్లొస్తున్నాయి. రైతుబంధు పుణ్యమాని బారువడ్డీల బాదుడు లేకుండా పోయింది. ఈ పథకాలన్నీ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మొలకెత్తిన ఆలోచనల విత్తులే. వాటికి అంతర్మథనాల పాదులు చేసి, నిధుల నీళ్లు పోసి, చట్టాల కంచెలేసి.. పెంచి పోషించారు కేసీఆర్. అక్కడి మడికట్లు, గట్లు, చెట్లు .. ఆ అవిశ్రాంత పాలకుడికి కించిత్ విశ్రాంతిని స్తాయి. హైదరాబాద్ నుంచి వెళ్లిన ప్రతిసారీ.. బుజ్జి మన వళ్లూ మనవరాళ్లలా చేతులూపుతూ స్వాగతం పలుకు